# యోబు, పరమగీతములు, ప్రసంగి, కీర్తనలు మరియు సామెతలు

పిల్లలకు బోధించువారు P4b భాగాన్ని విధిగా అధ్యయనం చేయాలి.


**ప్రార్థన :** "ప్రియ ప్రభువా, ఉపదేశించడానికి, హెచ్చరించడానికి, మరియు మిమ్మల్ని ఘనంగా స్తుతించడానికి హెబ్రీ భాష మాట్లాడే ఇశ్రాయేలీయులను ప్రేరేపించి కొన్ని వందల సంవత్సరాల క్రితం అందించిన పద్యాలను అర్థం చేసుకొని వాడుకొనునట్లు మాకు సహాయం చేయండి".

ప్రజల అవసరాలకు తగిన కార్యక్రమాలను ఏన్నుకొండి.

1. **పద్య గ్రంథాలలోని దేవుని వాక్యాన్ని బోధించుటకు ప్రార్థన పూర్వకంగా సిద్ధంకండి.**

ప్రాచీన హెబ్రీ పద్యాల రమ్యతను మరియు శక్తిని వివరించండి.

- అనేక సంస్కృతుల కవిత్వం లయబద్ధంగా చందస్సును కలిగి ఉంటుంది. ఒక వాక్యంలోని చివరి పదం ఒకే శబ్దం కలిగిఉంటాయి. అలాంటి పద్యభాగాన్ని అనువదించుట కష్టం. దేవుడు తన వాక్యాన్ని ప్రజలందరు అన్ని భాషలలో చదవడానికి ఉద్దేశించాడు గనుక బైబిల్‌లో వేరొక రకమైన పద్య శైలి వాడబడింది.
- అన్ని సంస్కృతులు మరియు భాషలలో సులభంగా ఇమిడిపోయే విధానంగా ప్రాచీన ఇశ్రాయేలు రచయితలు పద్యాలలో తమ రమ్యమైన రచనా శైలిని మరియు సమతుల్యతను నమూనాను అవలంభించారు. ఛందస్సు, అలంకారాలు మరియు గుణితాక్షరాల సంఖ్య మొదలైనవి పాటించడానకి బదులుగా రచయితలు వాటి అర్థం ఆలోచనా విధానాల సమతుల్యత పోకుండా రచించెలాగా దేవుడు ప్రేరేపించాడు. వచనాలలో సమతుల్యతను కాపాడాడు. రెండు లేదా ఎక్కువ రీతులతో తమ భావాలను వ్యక్తీకరించడం ద్వారా వారు తమ కవిత్వం యొక్క సమతుల్యతను కాపాడారు.
- సామెతలు 16:11లో సమాంతర వచనాలలో సమతుల్యతను చూడండి.
- సామెతలు 13:1లో తారతమ్య వచనాలలో సమతుల్యతను చూడండి.



*సోమరీ, చీమలయొద్దకు వెళ్లుము వాటి నడతలు కనిపెట్టి జ్ఞానము తెచ్చుకొనుము.*

**నాటక గ్రంథాలు : యోబు మరియు పరమగీతములు**

**యోబు** గ్రంథంలో దేవుని గూర్చి మరియు ఆయన న్యాయమును గూర్చి భిన్నమైన అభిప్రాయాలుకల వారి మధ్య సాగిన తీవ్రమైన, వాడినైన చొచ్చుకుపోగల సంభాషణలు యోబు గ్రంథంలో వ్రాయడ్డాయి. యోబు 11లో, యోబు స్నేహితుడైన జోఫరు ఓ సామాన్య తప్పుడు అభిప్రాయాన్ని వెలిబుచ్చాడు. పాపము చేసిన వారే బాధలకు గురిఅవుతారని అన్నాడు. హిందువులు దీన్నే కర్మ సిద్ధాంతమని అంటారు.

**యోబు 11:11–15**లో జోఫరు యోబుపై నేరము మోపుతున్నాడు, గమనించండి.

**యోబు 12:1–3**లో జోఫరు సలహాపై యోబు ఆలోచను పరిశీలించండి.

**పరమగీతములు** గ్రంథంలోయవ్వన ప్రేమికుల మధ్య ఉండే మోహాము వర్ణించబడింది. అది ప్రతి పల్లవిలో ప్రతిధ్వనిస్తుంది. మరియు ప్రభువైన యేసుక్రీస్తుకు మరియు పెండ్లి కుమార్తెయైన విశ్వాసుల సంఘానికి మధ్య ప్రేమను. దేవునికి మరియు విశ్వాసులకు మధ్యగల ఇచ్చి పుచ్చుకునే ప్రేమను విశదీకరిస్తుంది.

ప్రాచీన ఇశ్రాయేలీయులు పాడిన పాటలు : **కీర్తనలు**

- ఆరాధనలో దాదాపు అన్ని క్రైస్తవ సమాజాలు కీర్తనలను పాడుతారు.
- రాజైన దావీదు, అతని ఆరాధనను నడిపించే ఆసాపు మరియు వాయిద్యాకారులు తమ హృదయాంతరరంగాలలోను అంటే మనోభావాలనుస్తుతి, విజ్ఞాపన, కోపము, కృతజ్ఞత, ఫిర్యాదులు మరియు నిరాశ వంటి లోతైన భావాలను కీర్తన రూపంలో దేవునికి వ్యక్తపరిచేవారు.
- దావీదు జీవితంలో చివరి రోజులలో అతన్ని గూర్చి దేవుని వాక్యం ఏమని అన్నదో **2 సమూయేలు 23:1**లో చూడండి.

**జ్ఞానాన్ని గూర్చిన ఉపదేశం :**


సామెతలు తెలివిగల మాటలు దావీదు కుమారుడైన రాజైన సోలోమోను మరియు ఇతర జ్ఞానులు వ్రాసిన తెలివిగల మాటలనే సామెతలని అంటారు.

**సామెతలు 5వ అధ్యాయంలో** క్రింది విషయాలు కనుగొనండి.

- వ్యభిచారముచేయు స్త్రీ ఎలా మాట్లాడుతుందో. *(3, 4వ వచనాలలో చూడండి)*
- దానినడతలు ఎక్కడికి దారితీయునో. *(5, 6వ వచనాలలో చూడండి)*
- ఎందుకు భర్తలు భార్యల యెడల నమ్మకంగా ఉండాలి. *(15–23వ వచనాలు)*

సామెతలు యౌవ్వనస్తులకు చాలా సూచనలు ఇస్తాయి.

నా కుమారుడా, నా మాటలను ఆలకింపుము
నా వాక్యములకు నీ చెవి యొగ్గుము
నీ కన్నుల యెదుటనుండి వాటిని తొలగిపోనియ్యకుము
నీ హృదయమందు వాటిని భద్రముచేసికొనుము.
దొరికినవారికి అవి జీవమును
వారి సర్వశరీరమునకు ఆరోగ్యమును ఇచ్చును.
నీ హృదయములోనుండి జీవధారలు బయలుదేరును
కాబట్టి అన్నిటికంటె ముఖ్యముగా నీ హృదయమును
భద్రముగా కాపాడుకొనుము. *(సామెతలు 4:20–23)*




సోమరి ఏమని అంటాడంటే, "దారిలో సింహమున్నదనను వీధిలో సింహమున్నదనును. ఉతకమీద తలుపు తిరుగును తన పడకమీద సోమరి తిరుగును." *(సామెతలు 26:13–14లో చూడండి)*



సామెతలు 31:10–31 గుణవతియైన స్త్రీ నిర్వహించే పలురకాల విధులేమిటో సామెతలు 31:10–31లో చూడండి.

ఒక వృద్ధుడు నిరాశతోచేసే ఫిర్యాదులు : **ప్రసంగి**

అంతావ్యర్ధమని (గాలిని పట్టుకోవడం లాంటిదని) అనుభవజ్ఞుడైన ఒక పెద్దవాడు బహుశా సోలోమోను భూమిపై (సూర్యుని క్రింద) ఫలభరితమైన జీవితాన్ని నెమరు వేసాడు. అతడు అన్ని రకాల ఆనందాలు అనుభవించాడు కాని చివరికి అంతా వ్యర్ధమని తెలుసుకున్నాడు.



**2. వారంలో చెయ్యవల్సిన కార్యక్రమాలను మీ జతపనివారితో కలిసి రూపొందించండి.**

కుటుంబాలను దర్శించి సామెతలు 13:24; 19:18; 22:6; 23:13;లను సహాయం చేయండి.

సామెతలు నిజ జీవితానికి అన్వయించుకోవడానికి సహాయం చేయండి. వారి పిల్లలకు కూడా సహాయం చేయండి.

సామెతలు 1:8–9 అన్వయించుకోవడానికి విస్తృతమైన బైబిల్ అధ్యాయనమందు ఆనందించే విశ్వాసులను, యోబు, కీర్తనలు మరియు సామెత గ్రంథాలను నిశితంగా పరిశీలించమని అడగండి. ఆ తర్వాత వారికి ఉపయోగపడేది ఏదైనా కనుకొన్నారా లేదా అడగండి.

మీ ద్వారా శిక్షణ పొందుతున్న నూతన కాపరులకు పాతనిబంధన గ్రంథాలలోని పద్య గ్రంథాలు నేర్చుకొనుటకు సహాయం చేయండి.

కీర్తన గ్రంథంలో దేవున్ని స్తుతించే అధ్యాయాలను ఎన్నుకొని, ఆరాధన సమయంలో వాడండి.

**3. ఆరాధన కొరకై మీ జతపనివారితో కలిసి కార్యక్రమాన్ని రూపొందించండి.**

పాతనిబంధనలోని పద్యభాగాల విలక్షణమైన విచిత్రమైన శైలి మరియు రమ్యతను గూర్చి వివరించండి.

పద్య గ్రంథాలలోని ముఖ్యమైన అంశాలను గూర్చి వివరించండి.

సామెతల గ్రంథం నుండి కొన్ని సామెతలను వివరించండి.

పద్యగ్రంథాలను చదవడం ద్వారా పొందిన ఆశీర్వాదాలను విశ్వాసులు అందరితో పంచుకోవాలి.

పిల్లలు తయారు చేసిన అంశాలను ప్రదర్శించనీయండి.

**ప్రభురాత్రి భోజనం** సమయంలో కీర్తన 133వ అధ్యాయం చదివి రొట్టె విరుచుట ద్వారా యేసు యొక్క బలియాగమును జ్ఞాపకం చేసుకొంటున్నామని వివరించండి. విశ్వాసుల మధ్య లోతైన ఐక్యమత్యమును దాని ద్వారా అనుభవించగలం.

ఇద్దరు లేదా ముగ్గరు కలిసి గుంపులుగా ఏర్పడి ఒకరి కొరకొకరు ప్రార్థించుకొని హెబ్రీ పద్యాలలో సహాయకరంగా ఉన్న వాటిని పరీక్షించండి, సమీక్షించండి.

**కంఠస్థం చేయండి** – కీర్తనలు 145:1–2.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net